BHARATH SAMACHAR DIGITAL

26, అక్టోబర్ 2026, సోమవారం భారత్ సమాచార్

# అయ్యగారిపల్లి కుటుంబానికి ఆర్థిక భరోసా



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:** అవసరంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షుడు జనార్ధన్ సూచనతో అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి దేవదాసుకు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కును అందజేశారు.

ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లికి చెందిన దేవదాసుకు ₹.30 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఆర్థిక సాయం అవసరమైన సమయంలో కుటుంబానికి కొంత ఉపశమనం కలిగించనుంది.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్క సారయ్య, శ్యాంసుందర్, చీకటి మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ మదికుంట్ల వెంకన్న, రామయ్య, ఉప్పు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar